ఎమ్మెల్యేకు వినతి

చందానగర్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ 5వ ఫేజ్‌లో రోడ్డు ఆక్రమించి, ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న భవనంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని శుక్రవారం జనప్రియనగర్ 5వ ఫేజ్ కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ జనప్రియనగర్‌లో సుమారు 650 కుటుంబాలుంటున్నాయని వివరించారు. తప్పుడు పత్రాలతో జీహెచ్‌ఎంసీ అనుమతులు పొంది ఇష్టానుసారంగా భవనం నిర్మిస్తున్నారన్నారు. 16 రోజులగా నిరసన దీక్షలు చేస్తున్నామని ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు వేణుగోపాల్‌రావు, శేఖర్‌రెడ్డి, రవికుమార్, రామకిషన్‌రావు, రామాంజనేయులు, చిన్నబాబు, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

3నెలలు.. 6 బైక్‌లు చోరీ

నిందితుడు అరెస్ట్

గచ్చిబౌలి: ఆటో డ్రైవర్‌గా పని చేసే ఓ యువకుడు మూడు నెలల్లో ఆరు బైక్‌లు చోరీ చేశాడు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న తెలిపిన ప్రకారం.. కర్నూల్ జిల్లా నందికొట్కూర్ మండలం మాసంపల్లికి చెందిన లోకిశెట్టి మదన్ కిశోర్ అలియాస్ కలా మదన్(18) ఆటో డ్రైవర్. అమీన్‌పూర్ ఎల్లాపూర్ తండాలో ఉంటున్నాడు. ఈజీ మనీకి అలవాటు పడ్డ మదన్ బైక్‌లను చోరీ చేసి కుదువ పెట్టి వచ్చిన డబ్బుతో జల్సా చేస్తున్నాడు. మూడు నెలలుగా గచ్చిబౌలి పీఎస్ పరిధిలో రెండు, కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో రెండు, రాయదుర్గం, భానూర్ పీఎస్ పరిధిలో ఒక బైక్‌ను చోరీ చేశారు. 2024లో రాయదుర్గం పీఎస్ పరిధిలో రెండు బైక్‌లు చోరీ చేసి జైలుకు వెళ్లి వచ్చాడు. తిరిగి మదన్ చోరీలకు పాల్పడుతున్నాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన రాయదుర్గం పోలీసులు రూ.4 లక్షల విలువైన ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం నిర్వహించిన డ్రైవ్‌లో 23 మందిని పట్టుకున్నట్లు చెప్పారు.పట్టుబడిన వాహనదారులను శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ఐదు మందికి రూ.2 వేలు జరిమానా, మరో 13 మందికి రూ.వెయ్యి, నలుగురికి రూ.500, మరో వ్యక్తికి రూ.1500 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

జీహెచ్‌ఎంసీ అధికారులు
సమన్వయంతో పనిచేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ హేమంత్‌బోర్ఖడే

వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ హేమంత్

గచ్చిబౌలి: జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ హేమంత్‌బోర్ఖడే ఆదేశించారు. శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్లు, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, చెరువుల సుందరీకరణ, దోమల నివారణకు ఫాగింగ్, క్రీడా ప్రాంగణాలు, మైదానాల అభివృద్ధి, క్రీడా పరికరాల పంపిణీ, వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మంజులారఘునాథ్‌రెడ్డి, సింధుఆదర్శ్‌రెడ్డి, కుమార్‌యాదవ్, గంగాధర్ రెడ్డి, రాజ్‌కుమార్, దేదీప్య, జగదీశ్వర్‌గౌడ్, పుష్పా, చందానగర్, శేరిలింగంపల్లి, రామచంద్రాపురం, పటాన్‌చెరు, యూసుఫ్‌గూడ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వినతి

చందానగర్: చందానగర్ శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్‌ను చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్‌కు వెళ్ళే ఈ మార్గంలో రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చందానగర్‌లో రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్య పెరుగుతుందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వాహనదారులు మరింత ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. ప్రజల సౌకర్యార్థం ఈ రోడ్డు విస్తరణ పనులు అత్యవసరమని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వర్షం పడితే ఓంకార్‌నగర్‌కు
ముంపు ముప్పే

జీహెచ్‌ఎంసీ కార్యాలయాల ఎదుట ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా చేస్తున్న ఎంసీపీఐయూ నాయకులు, ఓంకార్‌నగర్‌వాసులు

శేరిలింగంపల్లి/చందానగర్: జీహెచ్‌ఎంసీ కార్యాలయాలను ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ఓంకార్‌నగర్‌వాసులు శుక్రవారం ముట్టడించారు. జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయం, చందానగర్‌లోని సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నాయనమ్మకుంట చెరువు అభివృద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువుకట్టను ఇష్టానుసారంగా మలుపు తిప్పారని ఆరోపించారు. ఓంకార్‌నగర్‌లో చెరువుకట్ట మలుపు తిప్పడంతో చిన్నపాటి వర్షం వచ్చినా మునిగిపోయే ప్రమాదం నెలకొందని, కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్ళినా ఇప్పటివరకు పరిష్కరించలేదన్నారు. ఎంసీపీఐ(యూ) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్‌కుమార్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ ఓంకార్‌నగర్‌లో నిరుపేదలు గత 25 ఏళ్ల నుంచి ఉంటున్నారన్నారు. మౌలిక సదుపాయాలు లేవన్నారు. చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు లలిత, ఇస్లావత్ దశరథ్‌నాయక్, నాయకులు పల్లె మురళి, అంగడి పుష్ప, విమల, శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీవాసులు పాల్గొన్నారు.

ఇనార్బిట్‌మాల్‌లో ఆపిల్ ప్రీమియం స్టోర్ ప్రారంభం

మాదాపూర్: మాదాపూర్‌లోని ఇనార్బిట్‌మాల్‌లో శుక్రవారం ఆపిల్ ప్రీమియర్ పార్ట్‌నర్ స్టోర్‌ను ఆప్ట్రానిక్స్ వ్యవస్థాపకుడు సుతీందర్‌సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్ట్రానిక్స్ స్టోర్‌లో ప్రత్యేక రాయితీలను అందిస్తున్నట్టు తెలిపారు. ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా స్టోర్‌ను సందర్శించే కస్టమర్లకు ప్రతి ఉత్పత్తిపై 12శాతం తగ్గింపును అందిస్తున్నట్టు తెలిపారు. పాత స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లను మార్చుకున్నప్పుడు రు.10వేల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ అందిస్తున్నట్టు తెలిపారు.

యూకే రాయల్ సొసైటీ ఫెలోగా ప్రొ.జగదీష్

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ చెన్నుపాటి జగదీష్ యూకేలోని రాయల్ సొసైటీ ఫెలో(ఎఫ్ఆర్ఎస్)గా ఎన్నికయ్యారు. హెచ్‌సీయూలోని ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్ చైర్ ప్రొఫెసర్ జగదీష్‌కు ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది.నానోటెక్నాలజీ, సెమీకండక్టర్ ఆప్టో ఎలక్ట్రానిక్స్, ఆప్టో ఎలక్ట్రానిక్ అప్లికేషన్ల కోసం కొత్త రకాల ఎల్ఈడీలు, లేజర్లు, నానో పరికరాల అభివృద్ధికి కృషి చేశారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చందానగర్: చందానగర్ సెక్షన్ పరిధి 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దీప్తి పేర్కొన్నారు.

- ఇంద్రారెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11.00 వరకు ఇంద్రారెడ్డి కాలనీ, బీహెచ్ఈఎల్ హెచ్ఐజీ, ఉషోదయా ఎన్‌క్లేవ్, మైత్రీనగర్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.
- మార్తాండనగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.00 వరకు మార్తాండనగర్, న్యూ హఫీజ్‌పేట్ ఏరియాలలో..
- ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల వరకు పైప్ లైన్ రోడ్డు, మదీనాగూడ ఏరియాలలో..
- మార్కెట్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11.00 గంటల వరకు సీఎం తోట, శిల్పాగార్డెన్, ప్రేమ్‌నగర్ బి బ్లాక్ ప్రాంతాలలో ..

వేమనకాలనీ సెక్షన్‌లో..

వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని సురక్ష ఫీడర్ పరిధిలో ఉదయం 9.00 నుంచి 11.00 గంటల వరకు విద్యానగర్, సురక్ష ఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర, సత్య ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ, అపర్ణ హైటీ సర్వీస్ ఏరియాలలో విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

- ఫ్రెండ్స్ కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల వరకు ఫ్రెండ్స్ కాలనీ, శిల్పా ఎన్‌క్లేవ్, అర్జున్‌రెడ్డి కాలనీ, వెస్ట్ మెట్రో అపార్ట్‌మెంట్స్ ఏరియాలలో..
- ఓల్డ్ ముంబాయి ఎక్స్‌రోడ్డు ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు బీహెచ్ఈఎల్ మెయిన్‌రోడ్డు, ఓల్డ్ బొంబాయి రోడ్డు, వేముకుంట, శ్రీదేవి థియేటర్ ఏరియాలలో..
- పీజేఆర్ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పీజేఆర్ ఏరియా రోడ్డు 1,3,5,7,10,12, లగ్జరీ అపార్ట్‌మెంట్ ఏరియాలలో..
- శాంతినగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు శాంతినగర్, ఉషోదయ అపార్ట్‌మెంట్ రోడ్డు, ధర్మపురి టెంపుల్ రోడ్డు, దీప్తిశ్రీనగర్ రోడ్డు నెంబర్ 14 నుంచి 25 వరకు ఆదర్శనగర్ ఏరియాలలో..

తారానగర్ సెక్షన్ పరిధిలో..

తారానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో.. రామాలయం ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు హుడా ట్రేడ్ సెంటర్, ఓల్డ్ లింగంపల్లి, సాయిబాబా టెంపుల్ వెనకాల ఏరియాలలో విద్యుత్ ఉండదని ఏఈ సుమన్ పేర్కొన్నారు.

- ఇంజనీర్స్ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 వరకు గంగారం , మంజీరా పైప్‌లైన్ రోడ్డు, గంగారం మెయిన్ రోడ్డు, ఇంజనీర్స్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

మియాపూర్‌లో..

మియాపూర్: ప్రశాంత్‌నగర్, శ్రీలా గార్డెన్, కేంద్రీయ విహార్, మయూరీనగర్, రెడ్డి కాలనీ, లక్ష్మీనగర్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు మయూరీనగర్ పార్క్, టెంపుల్ కాంప్లెక్స్, ఆర్‌ఎల్ సీటీ రోడ్డు, ఓల్డేజ్ హోమ్, ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -2, 11 గంటల నుండి 12 గంటల వరకు లెజెండ్ అపార్ట్‌మెంట్స్, మయూరీనగర్, 12 గంటల నుండి 1 గంట వరకు ఎస్‌బీఐ బ్యాంకు రోడ్డు, ఓల్డేజ్ హోమ్, మయూరీనగర్, 3 గంటల నుండి 4 గంటల వరకు శ్రీలా గార్డెన్, ఎస్ఎమ్ఆర్ వినయ్ సిటీ, నడిగడ్డతండా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రోడ్డు, అదే విధంగా 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కేంద్రీయ విహార్, రత్నదీప్, లక్ష్మీనగర్, డోవా కాలనీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ ఉండదని తెలిపారు.

మదీనాగూడ సబ్ స్టేషన్ పరిధిలో ..

ఉదయం 9 గంటల నుండి 11.30 గంటల వరకు జేపీఎన్‌నగర్, నాగార్జున ఎన్‌క్లేవ్, ప్రశాంత్‌నగర్, డీకే ఎన్‌క్లేవ్, ఏఎస్ రాజునగర్ అదే విధంగా 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మియాపూర్ మెయిన్ రోడ్డు, వీడీఐ కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, నీలిమా గ్రీన్స్, ప్రగతి ఎన్‌క్లేవ్, బాలాజీనగర్, ఆర్‌బీఆర్ కాంప్లెక్స్, లెక్ వ్యూ అపార్ట్‌మెంట్, టాకీటౌన్, చిరంజీవి నగర్, అమాన్ కాలనీ, టీఎన్‌నగర్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

కొండాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో..

గచ్చిబౌలి/శేరిలింగంపల్లి: కొండాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 220 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గోల్డెన్‌తులిప్, రాఘవేంద్ర ఏ,బీ,సీ బ్లాక్‌లు, రాజరాజేశ్వరి కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నల్లగండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో..

నల్లగండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో.. 11 కేవీ దూబేకాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు దూబే కాలనీ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

- 11 కేవీ లేక్‌వ్యూ విద్యుత్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు లేక్ వ్యూ, నల్లగండ్ల ప్రాంతాలలో..
- 11 కేవీ డైమండ్‌హిల్స్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు సాయిరామ్‌నగర్ కాలనీ, డైమండ్‌హైట్స్ కాలనీలలో ..
- 11 కేవీ ఎన్‌టీఆర్‌నగర్, 11 కేవీ ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు గోపన్‌పల్లితండా, గోపన్‌పల్లి, ఎన్‌టీఆర్‌నగర్, ఎపిస్టెమో స్కూల్, సాధన స్కూల్, నల్లగండ్ల హుడాకాలనీ ప్రాంతాలలో ..
- 11 కేవీ జవహర్‌నవోదయ విద్యుత్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు నల్లగండ్ల హుడాకాలనీ, జవహర్‌నవోదయ విద్యాలయ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని అధికారులు వివరించారు.